# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 25-11-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-11-25 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-11-26 | 2022-11-27 | 2022-11-28 | 2022-11-29 | 2022-11-30 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 14.0 | 3.0 | 17.0 | 16.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 31.4 | 32.2 | 31.9 | 31.3 | 30.5 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 19.2 | 17.9 | 18.0 | 16.3 | 14.5 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 96 | 93 | 93 | 91 | 90 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 61 | 54 | 57 | 59 | 48 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 7.4 | 7.3 | 7.0 | 7.4 | 8.9 |
| గాలి దిశ (డిగ్రీ) | 116 | 101 | 115 | 68 | 68 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 3 | 3 | 3 | 2 | 0 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 31-32 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 16-19 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

విత్తుటకు తేమ తగినంత వున్న చోట్ల ఆరుతడి క్రింద వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, మొక్కజొన్న, వంటి పంటలను విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వరి నారు మడులలో కాండం తొలుచు పురుగు మరియు ఉల్లి కోడు ఆశించే అవకాశం వుంది. నివారణగా కార్బోఫ్యురాన్ 3 జి గుళికలు సెంటు నారు మడికి 160 గ్రా. చొ.న వెదజల్లుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • నవంబరు రెండవ పక్షంలో వేరుశనగ విత్తే రైతులు సరైన రకాలను ఎంపిక చేసుకొని, విత్తుకొనే ముందుగా విత్తన శుద్ధి కొరకు ఒక కిలో విత్తనానికి ఇమిడాక్లోప్రిడ్ 2.0 మీ.లీ. మరియు మాంకోజెబ్ 3.0 గ్రా. (లేదా) 1 గ్రా. టేబ్యుకొనోజోల్ మందును పట్టించి విత్తుకోవాలి. • విత్తుట చేపట్టే ముందు సరైన రకాలైన విశిష్ట, ధరణి, నారాయణి, కె-6, కె-9, కదిరి అనంత (70-75 కి./ఎ, విత్తు దూరము: 25.5 x 10); కదిరి అమరావతి, ధీరజ్, ప్రగతి, నిత్య హరిత, కదిరి హరితాంధ్ర (80-85 కి./ఎ, విత్తు దూరము: 22.5 x 10), కె-7, కె-8 బోల్డ్ (85-90 కి./ఎ, విత్తు దూరము: 30 x 10). • పొలం చుట్టూ 4-6 సాళ్ల జొన్న / మొక్క జొన్న పంటలను విధిగా విత్తుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
| --- | --- |
| వరి | • ప్రస్తుతం నారుమడులు పోసుకుంటున్న రైతులు ఎన్.ఎల్.ఆర్-3354, ఎన్.ఎల్.ఆర్-4001, 40054, బి.పీ.టి-5204, ఎన్.డి.ఎల్.ఆర్-7, ఎన్.ఎల్.ఆర్-34449, ఎమ్.టి.యు-1010 వంటి రకాలను ఎన్నుకొని ఎకరాకు 25-30 కేజీల విత్తనం చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. • వరి నారు మడులలో కాండం తొలుచు పురుగు మరియు ఉల్లి కోడు ఆశించే అవకాశం వుంది. నివారణగా కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు సెంటు నారు మడికి 160 గ్రా. చొ.న వెదజల్లుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కంది మరియు ఇతర అపరాలలో మొగ్గ దశ మొదలయ్యే అవకాశం ఉన్నందున మారుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు మరియు ఇతర కాయ తొలుచు పురుగులు ఆశించకుండా గ్రుడ్డు దశలోనే వేప నూనె 5 మి.లీ. + 1 గ్రా. సబ్బు పొడి (లేక) 5 శాతం వేప గింజల కషాయం (5% NSKE) (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| పశుగ్రాసం జొన్న | గడ్డి జొన్న విత్తుకొనేందుకు నవంబర్ మాసము అనువైన సమయం. సరైన రకాలను ఎన్నుకొని ఎకరాకు 5-6 కిలోల విత్తనం చొ.న వరుసకు వరుసకు మధ్య 30 సెం.మీ. మరియు మొక్కల మధ్య 10 సెం.మీ. ఉండేలా విత్తుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
| --- | --- |
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |